# సోడియం క్లోరైడ్ - ఉత్పన్నాలు

పల్లవి : కాస్టిక్ సోడా - బేకింగ్ సోడా - వాషింగ్ సోడాలు
అన్నీ సోడియం క్లోరైడ్ నుండి తయారగునులే ॥కాస్టిక్ సోడా॥

చరణం: బ్రైన్ ద్రావణం గుండా విద్యుత్
పంపితే కాస్టిక్ సోడా వచ్చును
కాస్టిక్ సోడాను తయారు చేసే
ఇదియే క్లోరో ఆల్కలీ ప్రక్రియ
ఆఆ అ ఆ ... ॥కాస్టిక్ సోడా॥

చరణం: తడి సున్నం పై క్లోరిన్ చర్యతో
ఏర్పడును బ్లీచింగు పౌడరు
విరంజనిగ వస్త్ర పరిశ్రమలలో
నీటిలోన క్రిమి సంహారిణిగా
ఆఆ అ ఆ ... ॥కాస్టిక్ సోడా॥

చరణం: బ్రైన్ ద్రావణం పై అమ్మోనియా
కార్బన్ డయాక్సైడ్ చర్యల వలన
నేర్పడునదె కదా బేకింగ్ సోడా
యాంటి సెప్టిక్ మరి ఎంటాసిడ్ కద
ఆఆ అ ఆ ... ॥కాస్టిక్ సోడా॥

చరణం: బేకింగ్ సోడాను వేడి చేసిన
వాషింగ్ సోడా లభియించునుగా
నీటి కా ఠిన్యత తొలగించుటకు
గాజులు సబ్బుల పరిశ్రమలలో
ఆఆ అ ఆ ... ॥కాస్టిక్ సోడా॥

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com